18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
గురువారం | 17 అక్టోబర్ 2024 | పేజీలు 10


## ఈనెల 18 నుండి 20 వరకు జాతీయ సఫాయి కరంచారి కమిషన్ చైర్మన్ జిల్లా పర్యటన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జాతీయ సఫాయి కరంచారి కమిషన్, న్యూఢిల్లీ చైర్మన్ ఎం.వెంకటేశన్ ఈనెల 18 నుండి 20వరకు తిరుపతి జిల్లా, చిత్తూరు జిల్లాలో 'ది ప్రొహిబిషన్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ యాజ్ మాన్యువల్ స్కావెంజర్ అండ్ రీహాబిలిటేషన్ యాక్ట్, 2013' అమలును సమీక్షించడానికి జిల్లాకు రానున్నారని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ సఫాయి కరంచారి వారి కమిషన్ చైర్మన్ ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం 12.30గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి చిత్తూరు జిల్లా కు రోడ్డు మార్గాన చేరుకుని పలు కార్యక్రమాలలో పాల్గొని తిరిగి రాత్రి 8గంటలకు తిరుపతికి విచ్చేసి రాత్రి బస చేస్తారని తెలిపారు. 19వ తేది ఉదయం తిరుమల శ్రీవారిని విఐపి బ్రేక్ దర్శనం చేసుకుని మధ్యాహ్నం 12 గంటలకు తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌చైర్మన్, సెక్రటరీతో పాటు సంబంధిత సఫాయికరంచారి నాయకులు, పారిశుద్ధ్య కార్మికులతో సమావేశం తుడా మీటింగ్ హాల్ నందు నిర్వహిస్తారన్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు డీన్ మరియు మెడికల్ సూపరింటెండెంట్, శ్రీ వెంకటేశ్వర రాంనారాయణ్ రుయా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, ఇతర సీనియర్ అధికారులతో పాటు సఫాయి కరంచారిల నాయకులు, పారిశుధ్య కార్మికులతో సమావేశం రుయా హాస్పిటల్ మీటింగ్ హాల్‌లో నిర్వహిస్తారని, సాయంత్రం 5గంటలకు శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్, హాస్పిటల్ డైరెక్టర్-కమ్-వైస్ ఛాన్సలర్, మెడికల్ సూపరింటెండెంట్, ఇతర సీనియర్ అధికారులతో పాటు సంబంధిత అధికారులు, సఫాయి కరంచారిల నాయకులతో సమావేశం స్విమ్స్ మీటింగ్‌హాలలో నిర్వహిస్తారని, అనంతరం అదేరోజు రాత్రి తిరుపతిలో బస చేస్తారని, మరుసటి దినం అనగా 20వ తేదీన ఉదయం 9.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుండి వారు ఢిల్లీకి తిరుగు ప్రయాణం కానున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## పీఎం ఎస్‌హెచ్‌ఆర్‌ఐ స్కూల్స్‌ను అభివృద్ధి చేయండి

### కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో పిఎం ఎస్‌హెచ్‌ఆర్‌ఐ స్కూల్స్ కింద ఎంపిక కాబడ్డ మొత్తం40 పాఠశాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ విద్యాశాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో పిఎం ఎస్‌హెచ్‌ఆర్‌ఐ స్కూల్స్ కింద ఎంపిక కబడ్డ పాఠశాలలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి సంబంధిత జిల్లా అధికారులు, ఎంఈఓలు, హెచ్‌ఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం ఎస్‌హెచ్‌ఆర్‌ఐ స్కూల్స్ కింద మొత్తం జిల్లాలో 40 పాఠశాలలు ఎంపిక కాగా ఇందులో మొదటి విడతలో 30 పాఠశాలలు, రెండవ విడతలో 10పాఠశాలలు ఉన్నాయని,మొదటి విడతలో ఎంపిక కాబడ్డ 30 పాఠశాలల్లో సివిల్ వర్క్స్‌లో భాగంగా ఆట స్థలాల అభివృద్ధి, మరొక అంశంగా ల్యాబ్స్ అభివృద్ధి చేయడం జరుగుతున్నదని తెలిపారు.సివిల్ వర్క్స్ ను నాణ్యత తో పూర్తి చేయాలని పూర్తి అయిన పనులకు సంబంధించిన బిల్లులను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఆర్ ఓ ప్లాంట్‌లను పూర్తిస్థాయిలో వాడుకలోకి తీసుకు రావాలని, ఈ విషయంలో ఏపిఈడబ్ల్యుఐడిసి, ఎంఈఓలు, హెచ్‌ఎంలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెట్విన్ వారు యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని,

మిగతా 2లో



## కొత్త కిక్కు కోసం...



### తెరచుకోని మద్యం దుకాణాలు.. మద్యం దొరకక అల్లాడుతున్న మద్యం ప్రియులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** అసలే చలి, చలిని తట్టుకుని శరీరాన్ని వెచ్చదనం చేసుకోవాలంటే రెండు పెగ్గులు తగిలించాల్సిందే. గత రెండు రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో జిల్లాలు తేలికపాటి వర్షంతో పాటు కొన్ని ప్రాంతాల్లో అధిక వర్షాలు పడడం, దీనికి తోడు ఈదురు గాలులు వీచడంతో మద్యం ప్రియులు మద్యంకోసం వెతుకులాడుతున్నారు. నూతన మద్యం షాపులు తెరుచుకోకపోవడంతో మద్యం దొరకక మద్యం ప్రియులు పడరాని పాట్లు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీకి తెరలేపి నోటిఫికేషన్ విడుదల చేసి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసింది. అక్టోబర్ 14న లాటరీ రూపంలో మద్యం షాపులను ఉమ్మడి జిల్లాలో కేటాయించింది. 16నుండి నూతన మద్యం షాపులు ఏర్పాటు చేసుకునే విధంగా లాటరీలో దుకాణాలు దక్కించుకున్న యజమానులకు వెసులుబాటును కల్పించింది. అక్టోబర్ 15న మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులు రెంటల్ విధానంలో ప్రభుత్వానికి నగదను చెల్లించారు. దీంతో మద్యందుకాణ యజమానులు తాత్కాలిక లైసెన్సులను పొందడం జరిగింది. అక్టోబర్ 16 అనగా బుధవారం నుండి నూతన మద్యం షాపులను ఏర్పాటు

మిగతా 2లో

## తుఫాన్ వల్ల ప్రజలు అధైర్య పడకండి.. నేను అందుబాటులోనే ఉన్నాను

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



వివరాలు 8లో...

## వరద ప్రభావిత ప్రాంతాలలో ఎస్పీ పర్యటన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లి ప్రవహించే అవకాసం ఉన్న నేపధ్యంలో ముందస్తు ప్రణాళికలో బాగంగా తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వివినగర్ ప్రాంతాన్ని క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఐపిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర వాతావరణ శాఖ సమాచారం మేరకు అల్పపీడన ప్రభావం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ కోరారు. ఎదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసులు ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా వ్యాప్తంగా పోలీసులకు ఆదేశాలిచ్చారు. వరద ముంపు వలన జల దిగ్భంధనం అయితే లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడంలో పోలీసులు ఇతర శాఖల సిబ్బంది సమిష్టిగా పనిచేసి, తగిన సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈదురు గాలులతో కూడిన జోరు వానతో జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ భారీ వృక్షాలు రహదారులపై నేలకొరిగాయని, వెంటనే స్థానిక పోలీసులు అప్రమత్తమై చెట్లను తొలగించి, ప్రజా జీవనానికి సాధారణ పరిస్థితుల కల్పన కోసం ముమ్మర కృషి చేస్తున్నామన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు

మిగతా 2లో






## పీఎం ఎస్‌హెచ్‌ఆర్ఐ స్కూల్స్‌ను అభివృద్ధి చేయండి

(మొదటిపేజీ తరువాయి)

ఎంపిక కాబడ్డ పాఠశాలలలో ఉపాధ్యాయులకు కార్వేటి నగరం డైట్ ద్వారా శిక్షణ నిర్వహించాలనన్నారు. ఆర్ఓ ప్లాంట్‌ల మరమ్మత్తులకు సంబంధించి స్కూల్ మేనేజ్మెంట్ ఫండ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి స్కూల్‌కు 2023-24 సంబంధించి మంజూరు కాబడ్డ పాఠశాల నిర్వహణ నిధిని పాఠశాల అభివృద్ధికి సద్వినియోగం చేయాలని, తద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించిన నిధులు మంజూరు కావడం జరుగుతుందని తెలిపా రు. ఎన్ఆర్ఈజిఎస్ మెటీరీయల్ కాంపో నెంట్ కింద పాఠశాలల ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు అవకాశం ఉందని, ఏఏ పాఠశాలల్లో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టవలసి ఉన్నది అందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సమగ్ర శిక్ష ఏపిసిని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించా రు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఏపిసి వెంకటరమణారెడ్డి, చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంఈఓలు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

## నేడు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు సెలవు



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వాతావరణ శాఖ వారి హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఈనెల 17వ తేదీ గురువారం చిత్తూరు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ప్రకటిస్తున్నట్లు,సంబంధిత యాజమాన్యాలు ఈ ఉత్తర్వులను విధిగా పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## స్వామివారి పుష్కరిణిలో గంగా హారతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ స్కంద పుష్కరిలో పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయం వద్ద అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి పుష్కరిణిలో గంగా హారతి వేద పండితులు మంత్రాలు చారి నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అమెరికాలో మృతి చెందిన మృతి దేహాలను తొందరగా తీసుకువస్తా

### తానా సభ్యులతో ఎమ్మెల్యే చర్చలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అమెరికాలో ప్రమాదవశాత్తు మృతి చెందిన శ్రీకాళహస్తి వాసులు భౌతిక కాయాలను ఇండియాకు రప్పించడానికి తానా సభ్యులతో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడడం జరిగింది. భౌతిక కాయలను త్వరగా రావడానికి ప్రభుత్వం తరపున చేయాల్సిన సహాయం చేస్తామని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాయి రెడ్డికి ఎటువంటి సహాయం అయినా అందించి మెరుగైన వైద్యం అందించవలసిందిగా కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. కమిషనర్ చెన్నయ్య

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో



సూళ్లూరుపేట పట్టణంలో కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రాంతాల్లో వర్షం నీరు జియన్‌టి రోడ్డు ఇరువైపులా చెరువులను తలపించే విధంగా నిల్వా చేరడంతో వాహనదారులు పలు ఇబ్బందులు పడు తున్న సమయంలో సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకుని తమ సిబ్బందితో జెసిబితో కాలువలు తీసి ప్రయాణికుల కు ఎలాంటి సమస్యలు లేకుండ చేశారు. అనంతరం ఆయన నేటి దినపత్రికసూర్య ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల తో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో తూఫాన్ ప్రభావం ఉన్నందున ప్రజలకు ఎలాంటినష్టం వాటిల్లకుండ ప్రజలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాత్రి పగలు అనేది లేకుండ 24 గంటలు ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్టం జరగకుండ తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.

## మండలంలో తుఫాన్ పట్ల జాగ్రత్తలు

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం వివిధ పంచాయతీలలో తుఫాన్ కారణంగా నిలిచి పోయిన వర్షపు నీరును జేసీబీలతో సదును చేసి సంబంధిత గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు. రావిళ్ళ వారి కండ్రిగ గ్రామ పంచాయతీ ఎస్టి కాలనీ వర్షపు నీరు ఇళ్లలోకి చేరడంతో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు గ్రామ తెలుగు దేశం నాయకులు పుల్లా చలపతి నాయుడు, రావిళ్ళ కిషోర్ నాయుడులు జేసిబి సహాయంతో కాలువలు తవ్వి వర్షపు నీరు తొలగించటం జరిగింది. ఎస్టి కాలనీ వాసులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ధన్యవాధములు తెలిపారు. ఏర్పేడు మండలం మునగలపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న స్వర్ణముఖి నది ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు తూము దగ్గర పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. నీళ్ళు వెళ్ళక పోవటంతో మునగలపాలెం సర్పంచ్ ఆర్ సతీష్ నాయుడు. గోవిందవరం సర్పంచ్ భూపతి నాయుడు పంచాయతీ కార్యదర్శులు. స్థానిక రైతులతో కలిసి పిచ్చి మొక్కలు తొలగించారు. మన్న సముద్రంలో భారీ వర్షాలు కురిసే వేళలో గ్రామంలో కొండ్రాయి చెరువు వరవ కాల్వ చింతల మిట్ట కాల్వ నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నవో పరిశీలిస్తున్న టిడిపి ఇంచార్జ్ చెరుకు నూరు సదా శంకర్ నాయుడు ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఏర్పేడు గ్రామంలో వర్షాలకు నిరుపేదలకు సంబంధించిన పూరీ ఇల్లు కూలిన గోడ కోరడం జరిగింది.

# కొత్త కిక్కు.... కోసం

(మొదటిపేజీ తరువాయి)

చేసుకోవచ్చని అబ్కారీ శాఖ ఆదేశాలను జారీ చేసింది. దీంతో జిల్లాలో మద్యం షాపులు దక్కించుకున్న యజమానులు ఎక్కువమంది ఇతర మండలాలకు చెందిన వారు కావడంతో వారు రూముల కోసం వెతుకులాటను ప్రారంభించారు. కొంతమంది లాటరీలోమద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులకు స్థానికంగా దుకాణాలను ఏర్పాటు చేసుకోవడానికి రూములను ఇవ్వకుండా అడ్డు తగులుతున్నట్లు సమాచారం. దీంతో చేయునది లేక కొంతమంది నిరాసా, నిస్పృహలకు లోను అవుతున్నట్లు తెలిసింది. లాటరీలో మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులను కొంతమంది ఆశావాహనులు బెదిరింపులకు గురిచేసినట్లు విశ్వసనీయ సమాచా రం. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన మద్యం పాలసీపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. లాటరీల రూపంలో మద్యం దుకాణాలను దక్కించుకున్న యజ మానులను భయభ్రాంతులకు గురి చేసే వారి డేటాను ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా తెప్పించుకుంటున్నట్లు సమాచారం. దీంతో కొంత మంది మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులు జిల్లాలో దుకాణాలను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. మరి కొంత మంది వెనుకడుగు వేయడంతో దుకాణాలు ప్రారంభం కాలేకపోయి నట్లు సమాచారం. మంగళవారం రాత్రితో గత ప్రభుత్వంలో ఏర్పడిన ప్రభుత్వ దుకాణాలు మూతపడ్డాయి. బుధవారం నుంచి నూతన మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని పలువురు మద్యం ప్రియులు ఆశగా ఎదురు చూశారు. జిల్లాలోని పలుఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఒకటి రెండు దుకాణాలు మచ్చుకు బుధవారం ఏర్పాటు చేసినట్లు తెలియ వచ్చింది. నూతన మద్యం షాపులు అందుబాటులోకి లేకపోవడంతో మద్యం ప్రియులుకు పిచ్చెక్కిపోతున్నట్లు పలువురు తమ ఆవేదనను బాహాటంగా వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మద్యం ప్రియులు పాత మద్యం షాపుల వద్దకు వెళ్లి మద్యం దొరకక నిరాశగా తిరిగి వస్తున్నట్లు మద్యం ప్రియులు వాపోతున్నారు. నూతన మద్యం షాపులలో అనుకున్న బ్రాండ్లు దొరుకుతాయని పలువురు ఆశించి దుకాణాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారా అన్న తపనతో ఉన్నట్లు పలు వురు మద్యం ప్రియులు చర్చించుకోవడం కోసమెరుపు. బుధవారం నాటికి ఎక్కువ మండలాల్లో నూతన మద్యం షాపులు తేరుచుకోక పోవడంతో మద్యం ప్రియులు పడరాన్ని పాట్లు పడుతున్నట్లు సమా చారం. బుధవారం జిల్లాలో ఎక్కువ మండలాల్లో మద్యం దొరకక పోవడంతో, ఎక్కడ నూతన మద్యం షాపులు ఏర్పాటు చేశారో తెలుసు కుని అక్కడికి వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పరుగులు తీస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇకనైనా మద్యం ప్రియులను దృష్టిలో ఉంచుకొని అబ్కారీ యంత్రాంగం నూతనంగా మద్యం షాపులను దక్కించుకున్న యజమానులకు సహకరించి దుకాణాలను ఏర్పాటు చేయించాలని పలువురు కోరుతున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప ఇళ్ళు వదిలి బయటకు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. లోతట్టు ప్రాంతాల ప్రజ లను ఆదుకునేందుకు 17 పునరావాస కేంద్రాలను నగరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నగరంలోని ముఖ్య కూడళ్ళలో నీళ్ళు నిలవకుండా మున్సిపల్ అధికారులు, సిబ్బంది చూస్తున్నారని ఆయన చెప్పారు. తుఫాన్ తీరం దాటే ముందు, తరువాత భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున గురు వారం మరింత అప్రమత్తంగా ప్రజలు ఉండాలని ఆయన కోరారు. ఇటీవల డ్రైనేజీ కాలువల్లో పూడిక తీయడం వల్ల నీళ్ళు నిలిచే అవకాశం తక్కువగా ఉన్నట్లు ఆయన తెలి పారు. మున్సిపల్ సిబ్బందితో పాటు విద్యుత్ శాఖ, రెవెన్యూ, పోలీసులు సమన్వయంతో 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రభు త్వం చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.

## వరద ప్రభావిత ప్రాతాలలో ఎస్పీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)



ఉంటే తప్ప ప్రజలు దయచేసి తమ ఇళ్ల నుండి బయటకురావద్దని కోరారు. అదే సమయంలో నిస్సహాయులైన ప్రజలకు (వృద్ధులు, చిన్న పిల్లలు) స్థానిక యువకులు స్వయంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించి, తమ తోటి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని విజ్ఞప్తి చేశారు. ఏదైనా ఆపత్కాలంలో ప్రజలు వెంటనే డయల్ 112/ 8099999977 నెంబర్లను సంప్రదించి, జిల్లా పోలీసుల నుండి తక్షణ సహాయం పొందండి అని జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, తిరుచానూరు సిఐ సునీల్ కుమార్, పాల్గొన్నారు.

# చెరువులను తలపిస్తున్న రహదారులు

### వర్షంతో సాయిబాబా గుడి వద్ద రహదారి చెరువులా మారింది

**ఓజిలి, మేజర్‌న్యూస్:** గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల తో వర్షాలకు రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి.ఓజిలి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్, సాయిబాబా గుడి వైపు వెళ్లే రహదారి చెరువులా మారింది. రహదారిలో వర్షం నీరు రహదారిపై చేరి చెరువులను తలపించే విధంగా తయారైంది.వివరాల్లోకి వెళితే ఓజిలి మండల పరిధిలోని ఓజిలి పోలీస్ స్టేషన్, సాయిబాబా గుడి వైపు వెళ్లే రహదారి సమీపంలో రహదారి రోడ్డులో కురిసిన వర్షానికి చెరువులో మారింది. రహదారి కాంట్రాక్టర్ నామమాత్రంగా రోడ్డును నిర్మించ డంతో ఇలా రోడ్డుపై నీరు చేరిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇలా ఉంటే ప్రమాదం అంచులో ఉందని వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ద్విచక్ర వాహనదారులు ఆ మార్గంలో ప్రయా ణించాలంటే గుండె ధైర్యం ఉండాల్సిందే. లేకుంటే నీటి గుంతల్లో పడి చేతులు, కాళ్లు విరుచుకోవాల్సిందే. ఓజిలి నుంచి ప్రజలు నిత్యం మండల కేంద్రం నుంచి గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగుచర్యలు తీసుకొని రోడ్డుపై నీరు చేరకుండా చూడాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



# పేదరికం లేని సమాజం ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పేదరికం లేని సమాజం ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గరికిచేనేపల్లి గ్రామంలో గోకులం షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. గోకులంషెడ్డు ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్.మునిరత్నం, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా కుప్పం నియోజకవర్గంలోని పాడి రైతులకు గోకులం షెడ్ల ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్లెపండుగ కార్యక్రమానికి రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు రూ.10కోట్లు కేటాయిస్తే కుప్పం నియోజకవర్గానికి రూ.30 కోట్లు కేటాయించారని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు





నాయుడు ఎన్నికల హామీలను తూచా తప్పకుండా చేస్తారని స్పష్టం చేశారు.ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పల్లె బాట కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధిపై గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించి నేడు పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. పూర్ టు రిచ్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని పేదలను ధనికులుగా చేయడమే ముఖ్యమంత్రి ఏకైక లక్ష్యమన్నారు. పాడి రైతులకు సబ్సిడీతో సీమ ఆవులను కూడా అందించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇప్పటికే కుప్పం నియోజకవర్గంలో 500 గోకులం షెడ్ల ప్రారంభానికి శ్రీకారం చుట్టామన్నారు. గరికిచేనేపల్లి గ్రామానికి మినీ అంగన్వాడీ సెంటర్‌ను ప్రారంభిస్తామన్నారు. అనంతరం మండల పరిధిలోని పెద్ద బంగారునాత్తం గ్రామంలో సిసి రోడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయి పల్లవి, ఉపాధి హామీ సిబ్బంది ఈసీ జ్యోతి టెక్నికల్ అసిస్టెంట్లు గిరిజ వెంకటేష్ బాలాజీ రాజా టిడిపి నేతలు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గుడి దగ్గరలో కొత్తగా మద్యం దుకాణాలు

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** వరదయ్యపాలెం హరిజనవాడ గుడి దగ్గరలో కొత్తగా వైన్ షాప్ నిర్మించడంతో ఆగ్రహించిన మహిళలు, గ్రామస్తులు, దీంతో మహిళలు వెంటనే దుకాణాన్ని ఉన్న షట్టర్ మూయించారు. వరదయ్యపాలెం మండలం హరిజనవాడ గుడిపక్కనే నిబంధనలకు విరుద్ధంగా ఈ రోజు నూతన వైన్‌షాప్ నిర్మించారు దీంతో పక్కనే హరిజనవాడ గ్రామస్తులు మహిళలు నూతనంగా వైన్ షాప్‌ను మహిళలు మూత వేయడం జరిగింది. ఉన్నతాధికారులు వెంటనే ఎక్కడి నుంచి వైన్ షాపును తొలగించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు లేకపోతే శాంతియుతంగా రిలే నిరాహారదీక్ష చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పాల్గొన్నారు.



## ఫార్మసీ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ఫార్మసీ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని శ్రీపద్మావతి మెడికల్ కళాశాల ఫార్మ కాలేజీ విభాగాధిపతి డాక్టర్ ఉమామహేశ్వరరావు అన్నారు. గురువారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో పట్టభద్రుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో టెక్నాలజీ పైనే ఆధారపడి కొనసాగుతుందన్నారు. విద్యార్థులకు ఫార్మసీ రంగంలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో వేద నారాయణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దినకర బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజన కాలనీలోని వర్షం నీరు మళ్లింపు - ఆర్డీఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం నారాయణపురం పంచాయతీ ముల్లపూడి గిరిజన కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరుకోవడంతో గిరిజనులు నానా ఇబ్బందులు పడుతున్నారని శ్రీకాళహస్తి ఆర్డీఓని సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య కోరగా సమస్యపైన స్పందించిన ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి ఇటు రెవెన్యూ అధికారులు, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి జెసిబిని పెట్టి కాలనీలో నిలిచిపోయిన నీళ్లను వాగులోకి మళ్లించడంతో గిరిజనులు ఊపిరి పీల్చుకోవడం జరిగింది. రేపు వర్షం కురిస్తే వారికి పూర్తిగా పనులు ఉండవు కాబట్టి నిత్యవసర వస్తువులను ఈ గిరిజన కుటుంబాలకు ఇవ్వాలని జనమాల గురవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బృందం, రూరల్ సిఐ పాల్గొన్నారు.



## రాకపోకలను నిషేధించిన తహసీల్దార్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని కలవకూరు స్వర్ణముఖి కాజ్వే వద్ద వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో వర్షాల కారణంగా అప్రమత్తమైన తహసీల్దార్ ద్వారకానాథ్ రెడ్డి పుల్లూరు కలవకూరు గ్రామాల మధ్య వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలను తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి నిషేధించారు. ఆయన బుధవారం కలవకూరు స్వర్ణముఖి బ్రిడ్జి వద్ద ప్రవహిస్తున్న వరద నీటిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు వర్షాల కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం గానీ, పశునష్టం జరగలేదని తెలిపారు.నది ఉధృతంగా ప్రవహిస్తున్నలతో ప్రస్తుతానికి రెండు గ్రామాల రాకపోకలకు తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని తెలియచేసారు.ఎవరూ కూడ పుల్లూరు నుండి కలవకూరు వైపు కానీ, కలవకూరు నుండి పుల్లూరు వైపు కానీ వెళ్ళకుండా గ్రామ రెవెన్యూ అధికారులను, గ్రామరెవెన్యూ సహాయకులను పహారాకు ఏర్పాటు చేశామన్నారు. వీఆర్వో వంశీ కృష్ణా ఉన్నారు.





## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీఓ కిరణ్మయి

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి తుఫాన్‌గా మారడంతో సూళ్లూరుపేట పట్టణ గ్రామీణ ప్రాంతంలో ఉన్న లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అధికారులు ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని సచివాలయం సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. అంతే కాకుండా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని సూళ్లూరుపేట జడ్పీ బాలికల హైస్కూల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. విషయం తెలుసుకున్న సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయి జడ్పీ బాలికల హైస్కూల్ పునరావాస కేంద్రంనకు విచ్చేసి అక్కడ ఉన్న లోతట్టు ప్రాంత ప్రజలకు వసతి, భోజన ఏర్పాట్లు పరిశీలించి తగు సూచనలు ఇవ్వడమైనది.

ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ఏదైన అవసరం ఉంటే తప్పా బయటకు వెళ్లకూడదని వారికి తెలియ చేశారు ఈ తుఫాన్ మరో మూడు రోజుల పాటు దీని స్వభావం చూపనుంది దీంతో డివిజన్‌లో ఉన్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. పై కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చెన్నయ్య, రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఉన్నారు.



## రేపు మండల సర్వసభ్య సమావేశం

**కోట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, కోట ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దాసరి అంజమ్మ అధ్యక్షతన ఈనెల 18 తేదిన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి ఏకొల్లు వేణు పేర్కొన్నారు. కోట ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలోని ఎమ్మార్పీ సమావేశ మందిరంలో జరిగే సర్వసభ్య సమావేశానికి మండలంలోని జడ్పీటీసీ, ఎంపీటీసీలు, మండల కో-ఆప్షన్ మెంబరు, సర్పంచులు, ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.



మండలంలోని సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నందున, అధికారులు తమ శాఖల సమగ్ర నివేదికలతో రావాలని చెప్పారు. సమావేశం విషయమై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఈరోజు సమాచారమిస్తామని తెలిపారు కాగా గత రెండు సర్వసభ్యసమావేశాలు కోరం లేక వాయిదా పడిన నేపథ్యంలో ఈ సమావేశంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఓజిలి మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాలులో ఈనెల 18వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఓజిలి మండల అధికారిణి విజయలక్ష్మి ఒక ప్రకటనలో బుధవారం తెలియజేశారు. ఈ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ సమావేశమునకు అధికారులు ప్రజా ప్రతినిధులు మండల ఆఫీస్ సిబ్బంది పాల్గొనాలన్నారు.


**SRIKALAHASTI MUNICIPALITY**

The Commissioner, Srikalahasti invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | Estimate amount Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No: 16.2024-25 to 21.2024-25 Dt: 17.10.2024 | Desiltation, Water Supply - Supply and Delivery 32mm G.I Bore Materials, Repairs to the Play equipments and miscellaneous works. Supply & Delivery of Water supply Materials, Supply and dilivery of Sanitary conservancy items. | 6 Works | 27.553 |
| | Total | 6Works | 27.553 |

*For particulars please contact Deputy Executive Engineer during office working hours (or) see e- Procurement market place : https://tender.apeprocurement.gov.in

Sd/-
Commissioner
Sri Kalahasti Municipality

# వరద సహాయక కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నియోజకవర్గం మొత్తం తిరిగి వరద ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించారు. శ్రీకాళహస్తి పట్టణం. తొట్టంబేడు మండలం. ఏర్పేడు మండలం. శ్రీకాళహస్తి మండలం. రేణిగుంట మండలలులో గ్రామాలలో తిరుగుతూ కాలనీ వాసులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని తక్షణమే అక్కడి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగింది. ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తనకు స్వయంగా కాల్ చేసి చెప్తే గంటలోపు పరిష్కారం చేస్తానని తెలపడం జరిగింది. ఏర్పేడు మండలం మోదుగుల పాలెంలో ప్రవహిస్తున్న స్వర్ణముఖి నది రోడ్డును పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం చెంచులక్ష్మి కాలనీలో నీరు నిలిచిపోయిందని అక్కడి వాసులు చెప్పగా అరగంటలో జెసిబి సహాయంతో సమస్యను పరిష్కరించడం జరిగింది. వరద ఉత్పత్తి ఎక్కువగా ఉండటంతో ముందస్తు చర్యలలో భాగంగా చెంబెడు కాలువ. కన్నలి కాలువలను పూడిక గుంతలను జెసిబి సహాయంతో తీయించడం జరిగింది. నియోజకవర్గం మండలాలలో అధికారులుతో మాట్లాడి అందరూ అందుబాటులో ఉండాలని ఎక్కడ ఏ సమస్య వచ్చినా గంటలోపు పరిష్కారం చేయాలని వరద ఉత్పత్తి ఎక్కువగా ఉన్న చోట తనకు సమాచారం ఇస్తే ఆహారం ఉండడానికి నివాసం కల్పిస్తానని అధికారులు ద్వారా తెలియజేయడం జరిగింది.

**వరద సహాయక చర్యల్లో శ్రీకాళహస్తి డివిజన్ అధికారులు :** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తుఫాన్ కారణంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మండలాలలో గ్రామీణ ప్రాంతాలలో వాగులు వంకలు పొంగి పొల్లుతున్నాయి. రహదారులు వర్షంతో ప్రయాణకులు రాకపోకలకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. రెవెన్యూ అధికారులు. మండల పరిషత్ సిబ్బంది. సచివాలయం సిబ్బంది. పోలీస్ అధికారులు చెరువులు. గుంటలు వాగులు వంకలు. కాజువేల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీకాళహస్తి పట్టణం 28 వవార్డు బృందమ్మ కాలనీలో తుఫాన్ బాధితులు తక్షణ పరిస్థితులను పర్యవేక్షిస్తున్న 28వ వార్డ్ ఇంచార్జ్ భాస్కర్ గౌడ్. సచివాలయ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణం గజేంద్ర నగర్ పోవు దారిలో చెట్లు అడ్డంగా పడిపోవడంతో అక్కడి ప్రజలు పోవడానికి రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. దీనికి కారణం అయిన బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతిసారి వర్షం పడినప్పుడల్లా ఇదెఇబ్బంది పడుతున్నారు, అర్ధదారికి అడ్డంగా ఉన్న చెట్లను బిఎస్ఎన్ఎల్ వారు అడ్డంగా ఉన్న చెట్లను తొలగించాలని



గజేంద్ర నగర్ ప్రజలు కోరుకుంటున్నారు. ముల్ల పూడి కాలనీలోకి వరద నీరు శ్రీకాళహస్తి మండలం నారాయణపురం పంచాయతీ ముల్లపూడి గిరిజన కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షం వల్ల ఇళ్లలోకి నీరు చేరిపోవడం వల్ల గిరిజనులు నాన ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వంట చేసుకోవాలన్నా కానీ పొయ్యిలు వెలిగించే పరిస్థితి లేదు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. ఏర్పేడు మండలం చిందెపల్లి ఎస్టీ కాలనీలో గిరిజనులు పూరి గుడిసెలలో కాపురాలు ఉంటున్నారు. భారీ వర్షాలకు చలికి వణుకుతూ జీవనం సాగిస్తున్నారు. అధికారులు ఆహారం అందించాలని గిరిజనులు కోరుతున్నారు.

## వర్షాలు నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల తిరుపతి జిల్లాలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అధికార యంత్రాంగం ఎటువంటి మానవ, పశు ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించకుండా అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 16 వ తేది ఉదయం నుండి సాయంత్రం 5 గంటల వరకు అందిన నివేదిక మేరకు సగటు వర్షపాతం సుమారు 40.40 నమోదైందని, అత్యధికంగా ఏర్పేడు మండలంలో ఏ98.80 మి.మీ వర్షపాతం నమోదైందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 208 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 1183 మందిని 52 హ్యాబిటేషన్ల నుండి తరలించి పునరావస కేంద్రాలలో ఉంచి వారికి ఆహారము, త్రాగునీరు అవసరమైన మందులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు తెగిపోవడం లాంటివి ప్రస్తుతానికి



జరగలేదని, అయినప్పటికీ అప్రమత్తంగా ఐదువేల ఇసుక బస్తాలు మరియు 50 టిప్పర్లు అందుబాటులో ఉంచుకొని ఏదైనా చెరువులు కట్ట తెగిపోవడం, గండ్లు పడడం వంటివి ఏర్పడినప్పుడు వాటికి సత్వరమే మరమ్మత్తులు చేసే విధంగా అప్రమత్తంగా అధికారులను సమాయత్తం చేయడమైందని తెలిపారు. కండలేరు రిజర్వాయర్ 68 టిఎంసి ల నీటి నిలువ సామర్థ్యం ఉండగా అందులో ప్రస్తుతం 33.15 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇన్ఫ్లో 5600 క్యూసెక్కుల వరద నీరు వస్తోందని అవుట్ ఫ్లో 345 క్యూసెక్కులుగా ఉన్నదని తెలిపారు. కాలంగి రిజర్వాయర్ 0.240 టీఎంసీల సామర్థ్యం కాగా 0.078 టీఎంసీల నీరు ప్రస్తుతం నిలువ ఉందని 1388 క్యూసెక్కుల వరద నీరు ఇన్ఫ్లోగా ఉన్నదని, అలాగే అరణియార్ ప్రాజెక్ట్ సామర్థ్యం 1.85 టిఎంసి కాగా అందులో ప్రస్తుతం 0.682 టిఎంసి ల నీటిని నిలువ ఉన్నదని 1660 క్యూసెక్కులు ఇన్ఫ్లోగా ఉన్నదని తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖకు సంబంధించిన 143 రహదారులను వల్నరబుల్ రహదారులుగా గుర్తించడం జరిగిందని వాటిని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నారని, 107 జెసిబి లు, 53 పవర్ సా కట్టర్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, నాలుగు కాజ్వే లపై నీటి ప్రవాహం ఓవర్ ఫ్లో జరిగిందనీ తెలిపారు. నారు మడులు సుమారు 75 హెక్టార్లలో, 2518 హెక్టార్లలో నేరుగా విత్తిన వరి పంట నీట మునిగిందని తెలిపారు. 7 రోజుల్లో ప్రసవం కానున్న సుమారు 59 మంది గర్భిణీ స్త్రీ లను గుర్తించి వారికి డెలివరీకి ఇబ్బందులు కలగకుండా పి.హెచ్.సి, సి.హెచ్.సి కేంద్రాలకు ముందస్తుగా తరలించడం జరిగింది అని కలెక్టర్ తెలిపారు.



## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం భద్రతపై ఆలయ చర్చలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం బుధవారం పరిపాలన భవనంలో ఉన్న సమావేశ హాల్లో ఆక్టోపస్ శాఖ అధికారులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్.ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఆధ్వర్యంలో అన్ని శాఖలు అధికారులుతో సమావేశం నిర్వహించారు. దేవస్థానం భద్రతపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్. డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి. ఈఈ మురళీధర్. ఏఈఓ లోకేష్ రెడ్డి. సూపర్డెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్. టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. ఎస్పీఎఫ్ సిబ్బంది. వన్ టౌన్ పోలీస్ అధికారులు. రెవెన్యూ అధికారులు. వైద్య సిబ్బంది. దేవస్థానం అన్ని శాఖలు అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలోకి వర్షం నీరు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని పాత గుంట సచివాలయంలోకి వర్షపు నీరు ప్రవేశించడంతో విధులకు ఆటంకం కలుగుతున్నట్లు స్థానికులు చెప్పారు. మంగళ వారం రాత్రి కురిసిన వర్షానికి సచివాలయం భవనం లీకేజ్ కారణంగా వర్షపు నీరు లోనికి



ప్రవేశించిందని గ్రామస్తులు తెలిపారు. సచివాలయం భవనం పాత భవనంలో నడుస్తోంది. భవనం పై కప్పు లీకేజీల కారణంగా వర్షపు నీరు లోనికి ప్రవేశించి రికార్డులు తడిసిపోతున్నట్లు సిబ్బంది గ్రామస్తులకు తెలిపారు. జనసేన నియోజకవర్గ నాయకుడు యతీశ్వర్ రెడ్డి తన అనుచరులతో కలిసి వర్షపు నీరుని బయటకు పంపించే ప్రయత్నం చేశారు. అధికారులు సచివాలయంలోని రికార్డులను సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. నూతనంగా నిర్మించిన సచివాలయం భవనమునకు పరిపాలన మార్చలేదని, పాత భవనంలోనే నడుస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు తెలిపారు. కొత్త భవనంలోకి పరిపాలన కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వరద బాధితులకు భోజన, వైద్య సదుపాయాలు కల్పించాలి

**-వరద బాధితుల పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే డా " నెలవల విజయశ్రీ**

**తడ, మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు తడ మండలంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పునరావాస కేంద్రాలను పరిశీలించారు పునరావాస కేంద్రాలలో గల వరద బాధితులకు భోజన వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు రానున్న 36 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను పునారావాస కేంద్రాలకు తరలించాలని ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జనసేన నేత ఉయ్యాల ప్రవీణ్ కుమార్, మండల టిడిపి అధ్యక్షులు కామిరెడ్డి మురళి రెడ్డి, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎమ్మార్వో శరత్ కుమార్, ఎస్సై కె.కొండప్ప నాయుడు, పంచాయతీ కార్యదర్శి మస్తాన్ తడ సర్పంచ్ ఆర్ముగం, వేనాటి రాజారెడ్డి, ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.



# వర్షాల నేపథ్యంలో నగర ప్రజల ఇబ్బందులు పడకుండా చర్యలు

## - నగర కమిషనర్ నరసింహ ప్రసాద్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వర్షాల నేపథ్యంలో నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న మోస్తారు వర్షాలు.. మరో రెండు రోజులు పాటు వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో నగరంలో పరిస్థితిని కమిషనర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం కమిషనర్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు, నీవా నది పరివాహక ప్రాంతాల్లో పర్యటించి నీటి ప్రవాహాలను పరిశీలించారు. మేజర్ కాలువల్లో నీటి ప్రవాహ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇదే సమయంలో నివానదిలో, పెద్ద కాలువల్లో నీటి ప్రవాహాలకు ఇబ్బందులు లేకుండా జేసీబీ లతో పూడిక, వ్యర్థాలు తొలగిస్తున్నారు. వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్



ఫోన్ నెంబరుకు వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలపైనా సమీక్షించారు. వర్షాలు మరో రెండు రోజులు కొనసాగుతుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక పరిధిలోని అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా. అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకానాంథం, నరసింహ, ఏఈలు లోకేష్, రవీంద్ర, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

# కనువిందు చేస్తున్న యోగుల పర్వతం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** తుఫాను కారణంగా గత నాలుగు రోజులుగా కురుస్తున వర్షాలకు బుధవారం కమ్మపల్లి సమీపంలోని యోగుల పర్వతం పై వాలిన మేఘాలు చూపులకు కనువిందు చేసింది. యోగుల పర్వతంపై మేఘవృతం కారడంతో స్థానిక ప్రజలుకు ఆకర్షించింది. యోగుల పర్వతంపై మేఘావృతమై సంఘటన చరిత్ర లో ఇది మొదటి సారి కమ్మేయడంతో చూపరులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. యోగుల పర్వతం పై మేఘావృతం కావడంతో ఈ ప్రాంత ప్రజలకు మేలు జరుగుతుందని నమ్మకం కలిగిస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ యోగుల పర్వతంపై మేఘావృతం కావడం శుభ ఫలితాలు కలుగుతాయని ప్రతాప్ స్వామి జీ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కురుగొండ్ల

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** వెంకటగిరిలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ పలు ప్రాంతాలలో పర్యటించారు. ముందుగా వెంకటగిరి పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న హనుమాన్ నగర్ ప్రాంతం తో పాటు మల్లమ్మ గుడి వద్ద ఉదృతంగా ప్రవహిస్తున్న కైవల్య నదిని పరిశీలించారు. అనంతరం సవారి గుంట ప్రాంతంలో ఇళ్ల మధ్య నీరు చేరడంతో వెంటనే స్పందించిన శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు తన సొంత ఖర్చులతో అక్కడికక్కడే నగదు చెల్లించి మోటర్లు పెట్టి నీళ్లను తరలించాలని మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశించారు. అనంతరం చింత చెట్లు ప్రాంతాన్ని పరిశీలించి అక్కడి ఉన్న స్థానికులకు భరోసా కల్పించారు. అక్కడి నుండి బయలుదేరి వెంకటగిరి కాంపాలెం వద్ద ఉన్న గొడ్డేరు వాగు తో పాటు రాపూర్ సర్కిల్ వద్ద ఉన్న కైవల్య నదిని కూడా పరిశీలించి. అధికారులకు తగు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.



# లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం

**- వర్షం నీరు నిలవకుండా సజావుగా వెళ్లేలా అన్ని చర్యలు చేపడుతున్నాం: కమిషనర్ ఎన్.మౌర్య**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీరు రోడ్లపైకి, లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లి ఆగకుండా ప్రత్యేక మార్గాల్లో గుంటల్లోకి వెళ్లేలా అన్ని చర్యలు చేపట్టామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తుఫాన్ కారణంగా సోమవారం నుండి కురుస్తున్న వర్షాలతో నగరంలోని అన్ని డివిజన్లలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, రోడ్లపైకి నీరు రాకుండా చేస్తున్న పనులను, లోతట్టు ప్రాంతాల్లో జరుగుతున్న సహాయక చర్యలను అధికారులతో కలసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని లోతట్టు ప్రాంతాలైన కొరమేనుగుంట, ఆటోనగర్, తదితర ప్రాంతాల్లో వర్షపునీరు వచ్చాయన్నారు. ఆ నీరు బయటకు వెళ్లేలా ప్రత్యామ్నాయంగా కాలువలు తీసి నీరు లోనికి రాకుండా చేస్తున్నామని అన్నారు. ఇక్కడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. కపిలతీర్థం, మాల్వాడి గుండం నుండి నీరు వస్తే నగరంలో నీరు ఆగే అవకాశం ఉందన్నారు. ఐతే ప్రస్తుతం జెసిబి ల ద్వారా అన్ని ప్రాంతాల్లో డ్రెయినేజీ కాలువల్లో పూడికతీత పనులు చేశామని, అందువల్ల నీరు నిలిచే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం కూడా ఈ ప్రక్రియను ప్రతి రోజు కొనసాగిస్తున్నామని అన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, అండర్ బ్రిడ్జి ల వద్ద నీరు నిలవడంతో మోటార్ల సాయంతో ఎప్పటికప్పుడు తొలగింపు పనులు చేపట్టామని అన్నారు. నగరంలో విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ తీగలకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే ప్రక్రియను చేస్తున్నామని అన్నారు. కోరమేనుగుంట, ఉప్పంగి హరిజనవాడ తదితర ప్రాంతాల్లోని పునరావాస కేంద్రాలకు కొంతమందిని తరలించి వారికి తాగునీరు, ఆహారం, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుధ్యం తదితర సదుపాయాలను కల్పించామని అన్నారు. ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నమని అన్నారు. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు వర్షాల నేపథ్యంలో ఏమైనా సమస్యలు వస్తే హెల్ప్ లైన్ నంబర్ 0877- 2256766 ను సంప్రదిస్తే తమ సిబ్బంది సాయం అందిస్తారని తెలిపారు. ప్రజలంతా వర్షాలకు ఇండ్లలోనే ఉండి రక్షణ పొందాలని, అత్యవసర సమయాల్లో మాత్రమే బయట రావాలని కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, సి.పి. ఓ. దేవి కుమారి, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, రెవెన్యూ ఆఫీసర్ సేతిమాధవ్, ఇంజినీరింగ్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, పోలీసు, తదితర విభాగాల అధికారులు ఉన్నారు.




# తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి : ఎమ్మెల్యే థామస్

**ఎస్ ఆర్ పురం, మేజర్ న్యూస్:** తుఫాన్ సందర్భంగా ప్రజలకు నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కారణంగా గ్రామపంచాయతీ పరిధిలో గల వాగులు, వంకలు మరియు చెరువులు పొంగి పొర్లుతున్నట్లయితే వెంటనే ప్రజలను అప్రమత్తం చేయండి. రెవెన్యూ శాఖ,విద్యుత్ శాఖ , వైద్య శాఖ వ్యవసాయ శాఖ, తాగునీటి సరఫరా, అప్రమత్తంగా ఉండి భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలన్నారు వంకలు, వాగులు పొంగిపొర్లుతున్న ప్రదేశాల్లో జెసిబి ట్రాక్టర్లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు నష్టం జరగకుండా చూడాలని అధికారులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు తాసిల్దార్ లోకనాథ పిళ్ళై,. ఎస్ ఐ సుమన్, ఎంపీడీవో మోహన్ మురళి వెదురుకుప్పం తాసిల్దార్ రమేష్ బాబు వెదురు కుప్పం ఎంపీడీవో అమర్నాథ్,అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గూడూరు డివిజన్‌కు పొంచి ఉన్న తుఫాన్ ముప్పు .. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా**

**గూడూరురూరల్ మేజర్ న్యూస్:** నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడిన అల్పపీడనం తుఫానుగా మారి నెల్లూరు పుదుచ్చేరిమధ్య తీరం దాటేందుకు అవకాశం ఉందని దీంతో గూడూరు డివిజన్లో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా పేర్కొన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను కారణంగా నేడు రేపు భారీ వర్షాలు కురుస్తాయన్న సమాచారం ఉందని చెప్పారు. వాయుగుండం చెన్నైకి 440 కి.మీ, పుదుచ్చేరికి 460 కి.మీ, నెల్లూరుకి 530 కి మీ దూరంలో ఉందని రాత్రి 11 గంటలు లేదా తెల్లవారుజామున 4 గంటల సమయంలోపుదుచ్చేరి నెల్లూరు మధ్య తీరం దాటి అవకాశం ఉందన్నారు. తుఫాను తీరం దాటే సమయంలో 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశాలున్నాయన్నారు. గూడూరు డివిజన్లోని తీరప్రాంత ప్రజలను ముందస్తుగా పునరావస కేంద్రాల్లో తరలించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ప్రజలకు ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులను ఆయా సచివాలయాల్లో ఏర్పాటు చేశామన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజల వారి ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులను ఇప్పటికే చేపల వేటకు వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు వివరించారు. అత్యవసర సేవలకు అవసరమైతే ఆయా మండల కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని,ఆ నెంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని వివరించారు. అధికారులు అందుబాటులో 24గంటలు అందుబాటులో ఉంటారన్నారు. డివిజన్ కేంద్రంలో 08624-252807,గూడూరు మండల కేంద్రంలో 7013483056,చిల్లకూరు -9989502067,కోట - 9989502068,వాకాడు -8142100824, చిట్టమూరు -9989932809,బాలాయపల్లి - 7036005230,వెంకటగిరి -8625295044, డక్కిలి - 799346307 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.



## మురికివాడల్లో పర్యటించిన టీడీపీ పట్టణాధ్యక్షుడు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో వివిధ మురికివాడలు, వార్డుల్లో శ్రీకాళహస్తి తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ పర్యటించి కాలవలు పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముందు చూపుతో ఇటీవల పట్టణంలో ప్రధానంగా మురికి పోయే కాలువలు అయిన ఓటేరు కాలువ, గొడ్డేరు, కన్నలి కాలువ, పట్టణంలో వివిధ చిన్న కాలువలను సిల్టు తొలగించిన సందర్భంగా ఎక్కడ కానీ నీరు రోడ్లపై గాని ఇండ్ల పైకి గాని రాకుండా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ కాలువలను సిల్టు తీయనందువల్ల ఇండ్లలోకి వర్షపు నీరు మురుకు రూపంలో వచ్చేవి. తద్వారా అనేక విష జ్వరాలు వ్యాపించి చాలా ఇబ్బంది పడ్డామని, ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేదని పట్టణంలో ఎక్కడ కూడా నీరు నిలవకుండా ఉన్నదని ప్రజల హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ వచ్చిన 100 రోజులలోనే శాసనసభ్యులు హాస్టలను సొంత నిధులతో బాగు చేశారని. అన్నా క్యాంటీన్లు ప్రారంభించి పేదవానికి మూడు పూటలా కడుపు నిండే తట్టు అన్నం పెడుతున్నారని వర్షం సైతం లెక్కచేయకుండా అన్ని మండలాల్లో గ్రామలలో వాగులు. వంకలు పర్యటించి అధికారులకు తగిన సూచనలు ఇస్తున్నారని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** జిల్లా ఈమునైజేషన్ అధికారి డాక్టర్ హనుమంతరావు ఆకస్మికముగా పలమనేరు యు పీఎస్సీ,కాకా తోపు తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఐ ఎల్ ఆర్ లో ఉన్న వ్యాక్సిన్ తనిఖీ చేసి అందులో వ్యాక్సిన్ కరెక్ట్‌గా ఉన్నదా లేదా అని పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం ఎద్దుల సంత సచివాలయంలో జరుగు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి పిల్లలకి డ్యూ లిస్ట ప్రకారము వ్యాక్సిన్ వేయాలని సూచించడం జరిగింది.అనంతరం ఆరోగ్య క్లినిక్ ప్రైవేటు ను తనిఖీ చేసి క్వాలిఫైడ్ అయినా డాక్టర్లు క్లినిక్ జరుపునప్పుడు తప్పనిసరిగా జిల్లా స్థాయిలో రిజిస్ట్రేషన్ డిఎంహెచ్వో దగ్గర చేసుకోవాలని అలా చేసుకొని క్లినిక్లను తాకీదులు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. తప్పక క్వాలిఫైడ్ డాక్టర్లు కూడా తప్పక రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత మాత్రమే ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నిరంజన్,ఆశ,సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సాధారణ మండల సర్వసభ్య సమావేశం




**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో ఖాదర్ బాషా, ఎంపీపీ రోజా, వైస్ ఎంపీపీ జయ శ్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్మన్ వాసు హాజరై నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్త కుండా చూడాలన్నారు. గ్రామాలలో ఏవైనా చిన్న సమస్యలు ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా గ్రామా లలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజ లను అప్రమత్తం చేయాలన్నారు. సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు. గ్రామాలలోఏవైనా సమస్యలు ఉంటేతన దృష్టికి తెలపాలన్నారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గ్రామాలలో అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గజేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తుఫాను పట్ల మండలం ప్రజలు జాగ్రత్తగా, సురచిత ప్రాంతాలలో ఉండాలని టీడీపీ నేత కన్నలి ప్రతాప్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో తూర్పు మండలాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. ఈ వర్షంతో ప్రమాదాలు జరగకుండా ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. రైతులు వ్యవసాయ పొలంలోకి వెళ్లి చెట్ల కింద నిలబడడం. కరెంటు స్తంభాలు పక్కన ఉండటం ప్రమాదమన్నారు. తెలుగు గంగ కాలువ పొంగే సమయంలో పిల్లలును ఇంటి నుంచి బయటకు రానీయకుండా అదుపు చేయలన్నారు. గ్రామాల్లో ఏవైనా ఘటనలు జరిగితే పోలీసు, ఇరిగేషన్, సచివాలయ, రెవెన్యూ, ఫైర్ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశం ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. తొట్టంబేడు మండలం కారాకొల్లు వాగు వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నపుడు దాటకూడదని సూచించారు. శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లు, పాఠశాలల్లో ఉండటం ప్రమాదకరమన్నారు. ప్రజలు ఇది గమనించి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## అమెరికాలో చిట్టత్తూరు గ్రామం డి హరిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం

### - భర్త సాయి రెడ్డి పరిస్థితి విషమం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** అమెరికాలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తొట్టంబేడు మండలం చిట్టత్తూరుకు చెందిన డి.భాస్కర్ రెడ్డి లత దంపతులు కుమార్తె హరిత (26) దుర్మరణం చెందింది. ఈమె భర్త సాయిరెడ్డి తీవ్ర గాయాలతో అక్కడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సాయి రెడ్డి స్వగ్రామం కేవీబీపురం మండలం ఆదరం (కాళంగి) వారి కుటుంబం శ్రీకాళహస్తి పట్టణం బంగారమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. అమెరికాలో హెూల్కహెూమా నుంచి డల్లాస్‌కు కారులో ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వెనుక వైపు నుంచి మరో వాహనం వేగంగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న కారును ఢీ కొనడంతో ప్రమాదం జరిగినట్లు ప్రాధమిక సమాచారం. ఈ ప్రమాదంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నలుగురు దుర్మరణం చెందారు. ఇందులో చిట్టత్తూరుకు చెందిన హరిత ఒకరు. హరిత తండ్రి భాస్కరరెడ్డి కేవీబీపురం మండలం అంజూరుపాలెంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్నారు. హరిత తల్లి లత గృహిణి. హరిత మృతితో చిట్టత్తూరులో విషాదం అలుముకుంది. కాగా హరిత భర్త సాయిరెడ్డి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు. సాయిరెడ్డికి, హరితకు సుమారు రెండేళ్ల కిందట వివాహం జరిగింది. వీరిద్దరూ అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా పని చేసేవారు. మంచి భవిష్యత్తు కోసం అమెరికా వెళ్లిన హరిత అతి చిన్నవయసులోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆమె కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది.

## మండలంలో కురుస్తున్న భారీ వర్షాలు

### - తుఫాను, భారీ వర్షాల పరిస్థితులపై సమీక్షిస్తున్న అధికారులు



**వాకాడు, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా వాకాడు మండల పరిధిలోని ముంపు ప్రదేశాలతో పాటు, తీర ప్రాంత గ్రామాలలో కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై ఎప్పటికప్పుడు తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణ రావు, రివర్ ఇన్స్పెక్టర్ అఖిల్ కుమార్ యాదవ్ లు సమీక్షిస్తున్నారు. బుధవారం బంగాళాఖాతంలో బలపడిన తుఫాన్ తీరం దాటే సమయంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు, తాసిల్దార్ రామయ్య, ఎంపీడీవో అన్నపూర్ణారావులు మాట్లాడుతూ మండల పరిధిలోని దుగ్గరాజపట్నం, తూపిలి పాలెం గ్రామాలలో ముందస్తు చర్యలు భాగంగా తూపిలిపాలెంలో రియా స్టేషన్ సెంటర్, సముద్రం వద్ద ఆటు పోట్లను పరిశీలించారు. మండలంలోని లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న 22 మందిని దుగరాజపట్నం తుఫాన్ షెల్టర్ నందు ఉంచడం జరిగిందన్నారు. తుఫాన్ పురం కేంద్రంలో అన్ని ఏర్పాట్లు కూడా చేశామన్నారు. ముందస్తు చర్యలో భాగంగా పునరావాస కేంద్రాలను కూడా ఏర్పాటు చేసమన్నారు, మండలంలోని అన్ని పంచాయతీలలో ఎప్పటికప్పుడు అధికారులను అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అఖిల్ కుమార్ యాదవ్, ఈవోపీఆర్డి ఉమా మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఇంజనీరింగ్ కాలేజీలో మెన్స్ ఫుట్‌బాల్ టీం సెలెక్షన్స్

**కుప్పం, మేజర్‌న్యూస్:** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, అనంతపురం అనుబంధ కళాశాలలకు సంబంధించిన ఇంటర్ యూనివర్సిటీ మెన్స్ ఫుట్ బాల్ టీం సెలెక్షన్స్ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బి. బోజి రెడ్డి సెక్రటరీ, స్పోర్ట్స్ కౌన్సిల్ జెఎన్టియుఏ, బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి, నాగరాజ్ , కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా .ఎన్ .సునీల్ రాజ్, సీఈఓ ఎన్.సాగర్ రాజ్ లు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో బి. జోజి రెడ్డి మాట్లాడుతూ కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో అధునాతనమయిన, సకల వసతులతో కూడిన క్రీడా ప్రాంగణం ఉన్నదని, కనుక యూనివర్సిటీ ఫుట్ బాల్ టీం సెలెక్షన్స్ ఇక్కడ ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. విద్యార్థులు ఇటువంటి పోటీలలో పాల్గొని తమ నైపుణ్యాలను మెరుగుపరచుకొన్నపుడే నేషనల్ గేమ్స్ లో పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు.ఈ ఫుట్ బాల్ టీం సెలెక్షన్స్ లో జెఎన్టియుఏ అనుబండాకళాశాలలకు సంబందించిన సుమారు 75 క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ ఫుట్ బాల్ టీం సెలెక్షన్స్‌లో పాల్గొన్న విద్యార్థులను బిసిఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి. నాగరాజ్ అభినందించారు. ఈ టీం సెలక్షన్స్‌లో స్ఫూర్తి దాయకమయిన పోటీని ప్రదర్శించి పదహారు నుంది సభ్యుల ఫుట్ బాల్ టీంలో స్థానం ( డిరైన్ డెవిన్) బి.టెక్ రెండోవ సంవత్సరం(సిఎస్ఎం) శ్రీహరి విజు కుమార్ మరియు అభి బి.టెక్ మూడోవ సంవత్సరం (సిఎస్ఇ) లను కళాశాల వైస్ చైర్మన్ డా .ఎన్.సునీల్ రాజ్ అభినందించారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్.సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.భాస్కరన్, ఆర్‌డి డైరెక్టర్ జి.ఎన్. కోదండరామయ్య, ఫీజికల్ డైరెక్టర్ సీ. సతీష్ కుమార్, ప్రోగ్రమ్మె ఆర్గనైజర్స్ జె. మాధవన్, ఎం. గంగాధరన్, పీఆర్ఓ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



## తుఫాను బాధితులకు భోజన సదుపాయం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండల వైసీపీ నేత ఉన్నం వాసు దేవ నాయుడు 150 కుటుంబాలు తుఫాను బాధితులకు బుధవారం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి తొట్టంబేడు మండలం రామానాయుడు గిరిజన కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న వాసుదేవ నాయుడు వారికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలోకి చేరిన మురికి నీరు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోకి ఆలయ సమీపంలో మురికి నీరు కాలవ నిండి మురికి నీరు వర్షపు నీరు ఆలయంలోకి ప్రవేశించింది. నీరు వెళ్లడానికి పంచాయతీ అధికారులు ఆలయ అధికారులు స్పందించి ఇటువంటి సంఘటన జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆలయ అధికారులకు పంచాయతీ అధికారులు ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మురికి నీరు వెళ్లడం వల్ల ఆలయంలోకి ప్రవేశించాలంటే చాలా భక్తులు పాదాచార్యులు ఇబ్బందులు పడుతున్నారు.

# నా భూమిని ఎవరో కిడ్నాప్ చేశారు !

**- రెవెన్యూ వాళ్లు ఇచ్చిన ఈ పాసుబుక్కు ఉంది**
**- 2016 వరకు వన్ బి వచ్చింది**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజక వర్గంలోని సోమల మండలం, ఇరికిపెంట గ్రామపంచాయతీకి చెందిన రెడ్డెప్ప కుమారుడు జి.సిద్దయ్య కు 2013 లో ప్రభుత్వం వారు అసైన్ మెంట్ భూమి ఇచ్చారు. అప్పుడు గల గ్రామ రెవిన్యూ అధికారి కొంత భూమిని చూయించాడు. అప్పటి నుండి సదరు భూమిలోనే సాగుచేసుకుంటున్నారు. ప్రస్తుతం ఆ భూమిని వేరేవారికి పట్టాఇచ్చినట్లు చెప్తున్నారు. 2016 వరకు తన భూమికి ఆన్ లైన్లో వన్ బి వచ్చేదని,ఆ తర్వాత వన్ బి కూడా రాలేదని, ఈ పాసుపుస్తకం వచ్చిందని రైతు సిద్దయ్య వాపోయాడు. సిద్దయ్యకు ప్రభుత్వం ఇచ్చిన భూమి



వివరాలు సోమల మండలం,ఇరికి పెంట రెవిన్యూ సర్వే నెంబర్ 65/41 లో విస్తీర్ణం 3 ఎకరాలు. పాసుపుస్తకము 23-03-2016 లో వచ్చినది. ప్రస్తుతం తన భూమి ఎక్కడుందో తెలియక తికమక పడుచున్న సిద్దయ్య, అప్పటి నుండి మండల తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగానని, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో కూడా ఫిర్యాదులు చేశానని, నా గోడు వినిపించుకొనే నాథుడే లేడని అన్నదాత కన్నీరు మున్నీరైయ్యాడు. ఈ విషయంపై నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి సోమల తహాశీల్దార్ వివరణ అడుగగా నేను కొత్తగా వచ్చానని, ఈ సమస్య ఇప్పుడే తమ దృష్టికి వచ్చిందని, దీని పైన వెంటనే విచారణ చేయిస్తానని తహాశీల్దార్ బెన్నిరాజ్ తెలిపారు.

## గ్రామం సమీపంలో మద్యం దుకాణం పెట్టరాదు

**- వర్షంలో నిరసన తెలిపిన మహిళలు**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించాలని నిర్ణయించడంతో మా గ్రామం వద్ద మద్యం దుకాణం వద్దంటూ వర్షంలో తడుస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్వేటినగరం మండలం కొల్లాంగుంట గ్రామం మధ్యలో కొత్త వైన్ షాప్ ప్రారంభోత్సవం వద్దంటూ గ్రామస్తుల వర్షంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మా గ్రామంలో వైన్ షాప్ వద్దు అంటూ నినాదాలు చేసిన కొల్లగుంట ఏ ఏ డబ్ల్యు గ్రామంలో వైన్ షాప్ నిర్వహిస్తే మందుబాబులు మద్యం తాగి గ్రామంలో చొరబడతారు ఇక్కడ మద్యం తాగి మద్యం మత్తులో గ్రామంలో ఆడపిల్లలను వేధిస్తారు. గతంలో కూడా ఇక్కడ వైన్ షాప్ పెట్టాలని చూస్తే గ్రామస్తులు అడ్డుకున్నాం ఇక్కడ వైన్ షాప్ పెట్టరాదు అంటూ సుమారు గంటకు పైన వర్షంలోనే ధర్నా చేస్తున్న గ్రామస్తులు. అనంతరం మహిళలు గ్రామస్తులు కలిసి ఎక్సైజ్ సిఐ, స్థానిక సిఐ, ఎస్ఐ ఫిర్యాదు చేశారు.

## ఏర్పేడు గ్రామపంచాయతీలో వర్షం నీరు నిల్వ లేకుండా చర్యలు



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఏర్పేడు గ్రామపంచాయతీలో ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో నివాస ప్రాంతాలలో నీరు నిలవ లేకుండా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య నేతృత్వంలో వీధులలో వర్షపు నీరు నిలవ లేకుండా పట్టిష్ట చర్యలు చేపట్టారు. పంచాయతీలోని పద్మావతి నగర్, యాదవ వీధి, అశోక్ నగర్, కమ్మ వీధిలలో వర్షపు నీరు నీలవచేరకుండా చేశారు. కార్యక్రమంలో శివయ్య వెంట నియోజకవర్గ మహిళా నాయకురాలు గాలి కృష్ణవేణి. టిడిపి నాయకులు నిరంజన్ బాబు ఉన్నారు. ఏర్పేడులో నిరంజన్ బాబు ప్రహరీ గోడ వానకు కూలింది. కూలీన గోడను శివయ్య, కృష్ణవేణిలు పరిశీలించారు.

## తుఫాను సమయంలో ఉద్యాన వన పంటలు సంరక్షణ చర్యలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో తుఫాను కారణంగా ఉద్యాన వన పంటలకు ఎక్కువ నష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి.ఈ సందర్బంగా ఉద్యాన వన శాఖాధికారిణి సంతోషి కుమారి మండలంలో గల ఉద్యా వన రైతుల తోటలలో పర్యటించి తుఫాను సమయంలో మామిడి మొక్కల సస్యరక్షణ కొమ్మలు విరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలు, టమాట, చామంతి, బంతి, బొప్పాయి, అరటి పంటలు తుఫాను కారణంగా మొక్కలు పడిపోకుండా,కొమ్మలు విరగకుండా,గుల్మాలు అంటే పొదలలా పెరిగే మొక్కలు మడులలో నీటి నిల్వలు ఉండకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని,ముందస్తు జాగ్రత్తల వలన రైతుకు నష్టం వాటిళ్ళకుండా ఉంటుందని, మండలంలో పండ్లమొక్కలు 2500 ఎకరాలు, టమాట 300ఎకరాలు,పూలతోటలు 54 ఎకరాలలో సాగుఉన్నట్లు ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



## పల్లె పండగలో భాగంగా పాఠశాల ప్రహరీకి భూమి పూజ



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలో పల్లె పండగలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్ఆర్ఈజీఎస్, ప్రభుత్వ సహకారంతో ఒడ్డుపల్లె, ఎగువ కమ్మ కండిగ పంచాయతీలలో మంజూరైన పాఠశాల ప్రహరీ నిర్మాణం, సిమెంట్ రోడ్లుకు బుధవారం ఎంపీడీవో మోహన్ మురళి స్థానిక సర్పంచులు ప్రజాప్రతినిధులు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిధులు మరియు పంచాయతీ నిధులతో ఈ పనులను మంజూరు చేసిందని నాణ్యమైన రోడ్ల, ప్రహరీ నిర్మాణ పనులు లలో నాణ్యత పాటించాలని సూచించారు.నిర్మించుకోవాలని ప్రజల భాగస్వామ్యంతో 19 నిర్వహించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వేమన నాయుడు, కే యం రవి,ఏపీవో చంద్రశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ రేఖ, నౌషాద్, అసిస్టెంట్ ఇంజనీర్ కుమార్ ఉపాధి సిబ్బంది తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండం

**- రోణంకి కూర్మనాథ్, ఎండి, విపత్తుల నిర్వహణ సంస్థ**

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తుఫాన్ ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కురుస్తున్నాయి ,రోణంకి కూర్మనాథ్, ఎండి, విపత్తుల నిర్వహణ సంస్థ బుధవారం సాయత్రం 4 గంటలకు తెలిపిన సమాచారం మేరకు నైరుతి బంగాళాఖాతంలో వాయుగుండంగా మారి చెన్నైకి 280 కి.మీ., పుదుచ్చేరికి 320 కి.మీ, నెల్లూరుకి 370కి.మీ దూరంలో కేంద్రీకృతం అయ్యిందని పశ్చిమ వాయువ్య దిశగా 15కిమీ వేగంతో వాయుగుండం కదులుతున్నదని దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని చోట్ల భారీ నుండి అతిభారీ వర్షాలు పడతాయని, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్) సంభవించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. పెన్నా నది పరీవాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సహాయక చర్యల కోసం జిల్లాల్లో 5ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు.



## పిడుగుపాటుకు ఇంటిలో వస్తువులు ధ్వంసం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** మండలం, పొన్నవోలు గ్రామంలో మంగళ వారం రాత్రి కురిసిన వర్షంలో పిడుగు పడి పసల కోటయ్య అనేవారు ఇంట్లో వస్తు సామగ్రి ధ్వంసం అయ్యాయి.ఇంటి ప్రాంతాల్లోని టెంకాయ చెట్టు మీద పిడుగు పడడంతో కోటయ్య ఇంట్లోని టీవీ, కరెంటు బోర్డులు, వైర్లు, ఇంటి స్లాబు మొదలగునవి ధ్వంసమయ్యాయి.

## వైభవంగా పులిగుంటేశ్వరుని గిరి ప్రదక్షణ



**పెనుమూరు మేజర్‌న్యూస్:** స్వయంభు పులిగుంటేఈశ్వర స్వామి దేవస్థానంలో అశ్వయుజ మాస పౌర్ణమి పూజలను అత్యంత వైభవంగా మగవరం నిర్వహించారు. సుప్రభాత సేవ నుండి పార్వతి దేవి సమేత పులిగుంటిఈశ్వర స్వామికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలను కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పులి గుంతేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో పౌర్ణమి పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదన్ శర్మ వేదమంత్రాలు చరణ మధ్య ఉత్సవ మూర్తులైన పార్వతీదేవి సమేత పులిగుంటిశ్వర స్వామి కలసవిగ్రహాలక అత్యంత వైభవంగా పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. అనంతరం పార్వతి దేవి సమేత పులిగుంటేశ్వరుడు స్వామిని శేష వాహనంపై గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో 171వ గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని స్థానిక పులిగుండు దేవస్థానం నుండి గుంటుపల్లి రోడ్డు, కన్నికాకాపురం రోడ్డు, కొత్త రోడ్డు, తానా మిట్ట, దొడ్ల డైరీ, సీఎస్ అగ్రహారం కాలనీ మీదుగా స్వామివారి మేళతాళాల మధ్య ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా గుడ్డేనంపల్లి గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి సమ్మక్క, భాను ప్రకాష్ రెడ్డి, రమ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వహకులుగా షణ్ముఖ రెడ్డి, ఆర్ సుబ్రహ్మణ్యం, గోవిందరెడ్డి, గుణ, మోహన్ రెడ్డి, చంద్రారావు, స్వామి వారి భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## మునక ప్రాంతాల్లో తహశీల్దార్ సహాయక చర్యలు



**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, చిల్లకూరులోని వై.ఎస్.ఆర్ కాలనిలో వర్షపు నీరు చేరి ముంపునకు గురికావడంతో వెంటనే స్పందించిన తహశీల్దార్ శ్రీనివాసరావు జె.సి.బి సహాయంతో వర్షపు నీరు పోవుటకు బుధవారం కాలువలను త్రవించారు. మండలంలో ఎక్కడ కూడా తుఫాను ప్రభావంతో ప్రజలు ఇబ్బంది పడుతున్న వెంటనే సహాయక చర్యలు తీసుకుంటామని విఆర్వో లను తహశీల్దార్ ఆదేశించారు.

## జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, కళాశాలకు సెలవు

**- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో, వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు, నేడు సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

## డక్కిలిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం



**డక్కిలి మేజర్‌న్యూస్:** డక్కిలి లో గత మూడు రోజుల నుంచి వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది. వర్షాలకు వెలుగొండల నుంచి వర్షను నీరు చెరువుల్లోకి వచ్చిచే రుతుంది. మండలంలో చెరువుల్లోకి నాలుగోవంతు మాత్రం నీరు వచ్చినట్లు పలువురు రైతులు తెలిపారు. వర్షాల వల్ల ఎక్కడా ఏలాంటి అ వాంచ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకొంటున్నారు. డక్కిలి తహసిల్దార్ శ్రీనివాస రావు డక్కిలి లోనే వుంటూ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. మండల స్థాయి అధికారులను సమన్వయం చేస్తూ తుఫాను వల్ల ఎక్కడా ప్రజలలు ఇబ్బం దులుకు గురికాకుండా ప్రత్యేక చొరవ తీసుకొంటున్నారు. వీఆర్వోలు, కార్శలు గ్రామాల్లో ప్రజలకు అందు బాటులో వుంటున్నారు. ఇక వరద పరి స్థలపై స్థానిక శాసనభ్యులు కురుగొండ్ల రామకృష్ణ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకొంటున్నారు. తుఫాను పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొవాలని ఆయన అధికారులకు సూచించినట్లు తహసిల్దార్ తెలిపారు. కొండల్లో నుంచి సప్లయ్ చానల్స్ ద్వారా వర్షపు నీరు చెరువుల్లోకి వచ్చి చేరుతుంది. కాగా బుధవారం 32.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు తహసిల్దార్ తెలిపారు. కాగా మటుమడు గ్రామం వద్ద కైవల్య నది కి వర్షపు నీరు భారీగా వచ్చి చేరుకోవడంతో మాటుడుగు చప్టాపై వరద ప్రవాహం వల్ల రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. ఈ మార్గంలో ఎవ్వరూ వెల్లరాదని అధికారులు ఆం క్షలలు విదించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన 25 మందికి జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 25 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా గౌరవ జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి రూ:10,000ల చొప్పున మొత్తం 25 మందికి రూ . 2,50,000ల జరిమానా విధించారు. ఇందులో అధిక మోతాదులో మద్యం తాగి సురేష్ యోగిమల్లవరం, తిరుచానూరు వాసికి రెండు రోజులు జైలు శిక్ష విధించారు. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును ఎస్పీ ఎల్ . సుబ్బరాయుడు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బాధ్యతతో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# లోతట్టు ప్రాంతాల్లో వేగంగా ముందస్తు చర్యలు చేపట్టండి

**అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్**

**హిటాచీలతో వేగంగా పనులు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా వాయుగుండం ప్రభావంతో కురుస్తున్న వర్షాల



నేపథ్యంలో చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు వేగంగా చేయాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చిత్తూరు నగర పాలక సంస్థ, ఇతర శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు వేగవంతం చేశాయి. ప్రధానంగా నీవానది పరివాహక ప్రాంతాల్లో నివాస ప్రాంతాల్లోకి నీరు రాకుండా చేయడంలో భాగంగా నదిలో పూడికతీత, పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమం శరవేగంగా జరుగుతోంది.

వర్షాల కారణంగా వచ్చే వరద నీటికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చేయడంలో భాగంగా నీవా నదిలో ఉన్న అడ్డంకులను తొలగిస్తున్నారు. నగరపాలక పరిధిలో ఇప్పటికే చిన్న, పెద్ద మురుగునీటి కాలువలను నీటి ప్రవాహానికి వీలుగా పూడిక తొలగించడం జరిగింది. దీంతో గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరంలో ఎక్కడా ఇబ్బందులేకుండా ఉందని, రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసిన ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వివరించారు. వర్షాల నేపథ్యంలో అధికారుల సూచనలు పాటిస్తూ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కోరారు.

# కోటేశ్వరరావుకు ప్రముఖుల నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ నేతలు జేబి శ్రీనివాసులు, జేబి.రమణ తండ్రి ఆర్టీసీ రిటైర్డ్ ఎస్సై ఎం.కోటేశ్వర రావుకు బుధవారం మృతి చెందారు. తిరుచానూరు రోడ్డులోని మామిడికాయల మండి సమీపంలోని జేబీ శ్రీనివాస్ నివాసంలో కోటేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శనార్థం ఉంచారు. ప్రముఖులు కోటేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని జేబీ శ్రీనివాస్ నివాసం చేరుకుని వారి తండ్రి మృతి దేహానికి పూల మాలు వేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. జేబీ శ్రీనివాస్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డాక్టర్ కోడూరు బాల సుబ్రహ్మణ్యం, మబ్బు దేవ నారాయణ రెడ్డి, దంపూరి భాస్కర్ యాదవ్, రాష్ట్ర నేత బుల్లెట్ రమణ, ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్, బిజీ కృష్ణ యాదవ్, గణపతి నాయుడు నాయుడు, చిన్నంగారి రమణ, కె.ఆర్ హాస్పిటల్ రమేష్, రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, జనసేన కిరణ్ రాయల్, నైనర్ మహేష్ యాదవ్, కంకణాల రజనీకాంత్ నాయుడు, గాలి పవన్ చౌదరి, తెలంగాణ రాష్ట్రం తలసాని శ్రీనివాస్ యాదవ్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు యువరాజు, వారితో పాటు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు, జేబీ శ్రీనివాసులు అభిమానులు నివాళులు అర్పించిన వారి ఉన్నారు. అలాగే టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఎం.కోటేశ్వరరావు మృత దేహానికి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. దహన క్రియలు గురువారం గోవింద ధామంలో మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



# తుఫాన్ ప్రభావం వల్ల ఎటువంటి నష్టం జరగకూడదు

**అధికారులకు ఎమ్మెల్యే సూచన**

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** తుఫాన్ ప్రభావం వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని మండల స్థాయి అధికారులకు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటినగరం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులతో అత్యవ సర సమావేశం ఏర్పాటు చేసి తుఫాను కారణంగా కురుస్తున్న భారీ వర్షం వల్ల ప్రజలు ఎలాంటి సమస్యలకు గురి కాకుండా అవసమయిన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అధికారులు రాత్రిళ్లు కూడా మండలమునందే బస చేసి గ్రామాలలో ఎవరికీ ఎలాంటి ఆపదలు జరగకుండా అధి కారులు అన్ని జాగ్రత్తలు తీసుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనివార్య ప్రమాదాలు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టి సదరు బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దారు భగవతి, అన్ని శాఖల అధికారులు మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, బీసీసెల్ నాయకుడు రవియాదవ్, హేమంత్ రెడ్డి, యువత అధ్యక్షులు మురళి, చంగల్ రాయలు సంధాని తదితరులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116


# తుఫాన్ వల్ల ప్రజలు అధైర్య పడకండి.. నేను అందుబాటులోనే ఉన్నాను

**చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తుఫాను ప్రభావంతో వరుసగా కురుస్తున్న వర్షాలతో చంద్రగిరి నియోజక వర్గం, తిరుపతి రూరల్ మండలంలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో కొన్ని ప్రాంతాలు నీట మునిగాయి. చంద్రగిరి ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. నీటి మునిగిన ప్రాంతాల్లోని ప్రజలకు ఆహారం, తాగునీరు, వసతికి సంబంధించి అధికారులతో ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. ప్రజలకు ప్రభుత్వ అధికారులు అందుబాటులో ఉండి ఎవరికి ఏ అవసరం వచ్చినా సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. స్వయంగా ముంపు ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజలకు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ముంపు ప్రాంతాలలో ప్రజలకు అన్ని రకాల సహాయ చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ధైర్యంగా ఉండాలని ప్రజలను కోరారు. నీట మునిగిన ప్రాంతాల్లో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజన వసతి, దుప్పట్లు, నిత్యవసర సరుకులు అందించారు. ఉమ్మడి మంగళం పంచాయతీలోని డ్రైవర్స్ కాలనీలో వర్షపు నీరు చేరడంతో వారందరికి మంగలం క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించారు. గాంధీపురంలోని లోతొట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి వర్షపు నీరు చేరడంతో వాటర్ ట్యాంకులను ఉపయోగించి నీటిని తోడి వెలుపల ప్రాంతాలకి వదిలిపెట్టారు. అధికారులను స్థానిక నాయకులను ప్రతి ఇంటికి పంపి స్థితిగతులను పరిశీలింప చేశారు. ఎవరికి ఎటువంటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ఏ చిన్న సమస్య వచ్చినా తనకుగాని స్థానిక అధికారులకు గానీ నాయకులకు గానీ వెంటనే తెలియజేయాలని కోరారు. వరద పునరావాస కేంద్రాలలో సరైన వసతులను కల్పించడానికి అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఎమ్మెల్యేతో పాటు స్థానిక అన్ని శాఖల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, యువత కలిసి సహాయక చర్యలలో పాల్గొన్నారు.






సూర్య
www.suryaa.com


## ధర్మరాజుల స్వామి ఆలయంలో జీర్ణోదరణ, మహా కుంభాభిషేకం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలిసిన శ్రీ ద్రౌపతి సమేత ధర్మరాజుల దేవ స్థానం జీర్ణోదరణ,మహా కుంభాభి షేకంలో భాగంగా బుధవారం ఉదయం ఆలయంలో విశేష సందీ ద్రవ్య యాగశాల హెూమం, అష్ట బంధన పూజ పూర్ణాహుతి దీపారాధన ప్రసాద వితరణ, సాయంత్రం ఆలయం వద్ద యాగశాల పూజ హెూమం నాడీ సందానం, పూర్ణావతి దీపారాధన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు అర్చకులు పాల్గొన్నారు.

## ఆదాయం కుల ధ్రువీకరణ పత్రాలు కావాలంటే నగదు చెల్లిస్తే సర్టిఫికెట్లు మంజూరు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండల తాసిల్దారు కార్యాలయంలో నిరుద్యోగ యువతీ యువకులు ఆదాయం కుల ధ్రువీకరణ పత్రాలు, ఓబిసి సర్టిఫికెట్లు కావాలని దరఖాస్తు చేసుకుంటే నగదు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయింది బుధవారం చివరి కావడంతో నిరుద్యోగులు అవసరం పడి తాసిల్దార్ నగదు తీసుకొని సర్టిఫికెట్లు జారీ చేశారు. నిరుద్యోగులు వద్ద డబ్బులు తీసుకుని సర్టిఫికెట్ జారీ చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఏ చిన్న పని చేయాలన్న డబ్బులు తీసుకొని పనులు చేస్తున్నారు.

## కృష్ణాపురం జలాశయాన్ని పరిశీలించిన మండల స్థాయి అధికారులు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలం లోని అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపు రం జలాశయాన్ని తుఫాను ప్రభవ వల్లన మండల స్థాయి అధికారులు జలాశయాన్ని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయం అధికారులతో మాట్లాడుతూ జలాశయం కింద కుడి ఎడమ కాలువ ద్వారా 16 చెరువులు ఉన్నాయని, ఆ చెరువులు నిండిన తర్వాత కృష్ణాపురం జలాశయం సంబంధించి గేట్లు ద్వారా సముద్రానికి నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. జలాశయం సమీపంలో పరిసర ప్రాంతాల్లో ఎవరు వెళ్లకుండా ఇంటి దగ్గర ఉండాలని సూరయ్య పాలెం గిరిజన అధికారి తెలిపారు. సచివాలయ సిబ్బంది వరద గ్రామాల్లో అధికారులు అప్రమత్తంగా చూసుకోవాలన్నారు. అనంతరం డ్యాం ఇబ్బంది మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయంలో సిబ్బంది లేరని ప్రభుత్వం స్పందించి నియమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, తాసిల్దార్ భగవతి, సీఐ హనుమంతప్ప, ఎస్ఐ రాజ కుమార్, నీటిపారుదల శాఖ అధికారులు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు చెంగ్రా యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు సుబ్బారెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం రూ.25.వేల చెక్కు పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణ పరిధిలోగల మాలవ్యనగర్ శ్రీరామరక్ష కుటీరము ఆధర్యంలో శ్రీరామరక్ష సేవా సంఘము కార్యవర్గం విజయవాడ బుడమేరు వరద బాధితుల సహాయార్థముముఖ్యమంత్రి సహాయ నిధికి రు25,000 చెక్కును గూడూరు శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ అందచేశారు. గతంలో హుదూద్ తుఫాను. కరోనా సమయంలో,వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యక్షులు వై. చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి వై.హెచ్.డి. పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు చంద్ర శేఖర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, జి.కె. గురుగుహ, సి. హెచ్. శ్యామ సుందర రాజు, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన ధర్మ కర్తల కమిటీ మాజి అధ్యక్షులు శ్రీ శ్రీకంటి రామ మోహన్ రావు,పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రైవేట్ వైన్స్...కిక్కే కిక్కు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలం లో గల నూతనంగా ప్రవేటు మద్యం షాపులు నేటి నుండి ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా మద్యం షాపుల ముందు మద్యం ప్రియులు బారులు తీరారు. కలెక్షన్ ఫుల్, కిక్కే కిక్కప్ప అంటూ మద్యంప్రియులు ఆనోటా,ఈ నోటా అంటున్నారు. కొందరు పాతధరలే ఉన్నాయని, కొత్తప్రభుత్వం ధరలు తగ్గిస్తే బాగుంటుందని అన్నారు.



## వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్



ఓజిలి, మేజర్ న్యూస్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన తీరం దాటుతున్న నేపథ్యంలో మండలంలోని ప్రజలు వాతావరణ శాఖ వెల్లడించిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ పద్మావతి సూచించారు. బుధవారం ముందస్తు చర్యలపై అధికారులతో, సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. తుపాన్ తీరం దాటుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాల వల్ల మండలలో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మండల, స్థాయి అధికారులు మండల కేంద్రాల్లో ఉండి ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. వంతెనల వద్ద నీరు పారే సమయంలో ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. మండల పరిధిలోని పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం:7396153253నెంబర్‌కు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలన్నారు. తుఫాను వల్ల ఎలాంటి సమస్యలున్న తమ స్థానిక ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే సంప్రదించాలని అలగే శిధిలావస్థలో మరియు పాడుబడ్డ ఇళ్ళలో ఉండరాదని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రజలకోసం తమ సిబ్బందితో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వ హెల్ప్ లైన్ నెంబర్కు 7396153253 కాల్ చేయాలని తెలియజేశారు. మండలంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నమని తెలిపారు.

## మద్యం దుకాణం వద్దు.. మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం కార్వేటినగరం నుంచి కోదండరామపురం మార్గమధ్యంలో శివాలయం వీధి చివరిలో ఆలయం, విద్యాసంస్థలు నడుస్తోంది, ఆ ప్రదేశంలో మద్యం దుకాణంను తిరిగి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంచుకోబడిన వ్యక్తి తిరిగి అదే ప్రదేశంలో మద్యం దుకాణాన్ని కొనసాగించేందుకు ప్రయత్నించగా సమీపంలో ఉన్న మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున చేరుకొని ఇక్కడ మద్యం దుకాణం మాకొద్దు మమ్మల్ని ఇబ్బంది పెట్టొద్దు అంటూ నిరసన తెలిపారు. అయితే విషయం తెలుసుకున్న సీఐ హనుమంతప్ప, ఎస్సై రాజకుమార్ కు వినతి పత్రం అందజేశారు. ప్రస్తుత ఆ స్థలంలో మద్యం లారీల ద్వారా సరుకు చేరడంతో దింపుకుంట చుట్టుపక్కల మహిళలు పరిసర ప్రాంతాల ప్రజలు నిలుపుదల చేశారు.



## గ్రామాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలంలోని ఆన్నూరు, పాదిరి కుప్పం గ్రామాలలో రైతుల పండించిన వరి పంటను వ్యవసాయ శాఖ అధికారి హేమలత పరిశీలించి. అనంతరం వరి పంటలో,పొలాల్లో నీరు నిలవకుండా పాదులు తీసుకోమని సూచించడం జరిగింది. వాతావరణ శాఖ వారి లితుఫాన్‌లి హెచ్చరికల నేపథ్యంలో ప్రస్తుతం రైతుల పొలాలలో వున్న వివిధ పంటలకు సంభందించి ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు మరియు సత్వర చర్యలను గురించి తుఫాన్ వర్షాలు సమయంలో పంట కోత కోయకూడదు. వర్షపునీరు పొలంలో నిలవకుండా బయటికి వెళ్ళడానికి కాలువలు తీసి, నిలిచిన వర్షపు నీటిని బయటికి పోయేవిధంగా చర్యలు చూసుకోవాలి. కాలిబాటలు ద్వారా పొలంలో నిలిచిన వర్షపునీటిని బయటికి పంపించాలి. వరి పంట పాలు పోసుకునే దశలో వుండి 2 నుండి 3 రోజులు తడిస్తే గింజ గట్టిపడదు మరియు గింజ నాణ్యత, రంగు మారే అవకాశం వుంది. గింజ రంగు మారితే అమ్మకం ధర కూడా తగ్గిపోతుంది. అలాంటప్పుడు కార్బెండిజం 1 గ్రాము మ్యాంకోజెబ్ 2 గ్రాములు లీటరు నీటికి లేదా ప్రోపికొనజోల్ 1మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవడం వలన గింజ రంగు మారడం తగ్గించవచ్చు. వరి పంట కోతకు దగ్గర స్టేజ్ లో వున్నప్పుడు కంకుల బరువుకి చిన్న గాలికి కూడా నేల మీద పడిపోయే అవకాశం ఉంది. అలా నేల మీద పడిపోతే కోత కోయడానికి కూలీ ఖర్చు కూడా ఎక్కువ అవుతుంది. కాబట్టి నేలమీద పడిపోయిన వరి పనలను దుబ్బులుగా కట్టుకోవడం వలన నష్టాన్ని తగ్గించుకోవచ్చు. కోసిన వరి పంట పనలు చేనులో వుండే పరిస్థితుల్లో తక్షణమే పనలను కట్టలుగా కట్టి కుప్పలుగా వేసి వర్షానికి తడవకుండా తార్పాలిన్ పట్టలతో కప్పి జాగ్రత్త తీసుకోవాలి. వేసిన కుప్పలు తడిచిపోతే ఎకరా పంటకు 25 కేజీల ఉప్పు ద్రావణాన్ని కుప్పలపైన పిచికారీ చేయడం వలన నష్టాన్ని తగ్గించుకోవచ్చు. ఒకవేళ చేనులో వున్న వరి పనలు వర్షానికి నీటిలో తడిచిపోతే వెంటనే వరి పనలను పొలంలో నుండి పొలం గట్టు మీద ఉంచాలి. తరువాత 5% ఉప్పు ద్రావణాన్ని పనల మీద, కంకుల మీద పిచికారీ చేసుకున్నట్లయితే గింజలు మొలక రావడాన్ని అరికట్టవచ్చు. వర్షం ఆగిన తరువాత పనాలను ఆరబెట్టి, పంటను నూర్చుకోవాలి.



## తొట్టంబేడు ఇరిగేషన్ అధికారులు స్పందించండి

**- తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** తొట్టెంబేడు మండలం ఇరిగేషన్ అధికారులు తక్షణం స్పందించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఒక పగడంలో తెలిపారు. తొట్టంబేడు మండలం స్వర్ణముఖి నది ద్వారా నీరు తొట్టంబేడు మండలం పూడి, ఇలగనూరు. ఎగువ కొణతనేరి. దిగువ కొణతనేరి. గురకల పాలెం. కొన్నలి. పెద్ద కనపర్తి. చిన్న కనపర్తి గ్రామలు ద్వారా పుల్లూరు చెరువులకు వర్షాధారం వల్ల కూడా చెరువులు నిండే వని దాని ద్వారా రైతులు వ్యవసాయం చేసుకునే వారు. అప్పటి మాజీ మంత్రి దివంగత నేత బొజ్జల గోపాల కృష్ణారెడ్డి తెలుగుగంగ ద్వారా ప్రతి చెరువుకు నీరందించిన ఘనత గోపాలన్నదేనని, ఇప్పుడు కాలువలు పూడి పోవడంతో కాలువల్లోని పూడికలు తీయకపోవడం వల్ల కాలువల్లో నీరు పొలాలకు వెళ్లక పోవడంతో. రైతులు ఇబ్బందులు పడుతున్నారని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో సుధీర్ రెడ్డి స్పందించి వెంటనే వరవ కాలువలకు మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. సుధీర్ రెడ్డి సంసిద్ధత వ్యక్తం చేయడంతో మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. తండ్రి అడుగుజాడల్లో తనయుడు యువ నాయకుడు ఎమ్మెల్యే బొజ్జల రైతులు సమస్యలు పట్ల స్పందించడం హర్షదాయకమని మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు. నాయకులు. రైతులు హర్షం వ్యక్తం చేశారు.



## వరద బాధితుల పునరావాస కేంద్రాల్లో భోజనాలు ఏర్పాటు



**తడ మేజర్‌న్యూస్ :** వరద బాధితులకు ఏర్పాటుచేసిన పునరావాసు కేంద్రాలలో భోజనం ఏర్పాట్లను తడ ఎంపీడీవో విజయ్ కుమార్ తహసీల్దార్ శరత్ కుమార్ పరిశీలించారు పునరావాస కేంద్రాలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు పునరావాసు కేంద్రాలలో ఉన్న వరద బాధితులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు పునరావాసు కేంద్రంలో ఉన్న 9 నెలల గర్భవతి కొట్లపాటి కుట్టిని తడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రఘురామకృష్ణ రాజు కేసు. దామోదర్ నాయుడుకు అప్పగింత

**- ప్రముఖ వ్యాపారవేత్త చంద్ర రాజు హర్షం**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంపీ. ప్రస్తుత ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు కేసు ఐపీఎస్ దామోదర్ నాయుడుకు అప్పగిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ డిజిపి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రముఖ వ్యాపారవేత్త కీర్తి పార్టీ చందర్రాజు రఘురామ కృష్ణంరాజు కేసును నీతి నిజాయితీ గల ఐపీఎస్ ఆఫీసర్ దామోదర్ నాయుడుకు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజులు ఎవ్వరికీ అన్యాయం చేయరని. రాజులు ఉన్నది ఉన్నట్లు ముక్కు సూటిగా మాట్లాడతారని. రాజులను అణగదొక్కలని చూసేవారే పలు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ప్రధానంగా అశోక్ గజపతిరాజు. సినిమా యాక్టర్ మాజీ పార్లమెంట్ సభ్యులు కృష్ణంరాజు. రఘురామ కృష్ణంరాజు ఎంతోమందికి ప్రతినిత్యం చేయూత ఇస్తూ పదిమందికి సహాయ సహకారాలు అందించే వారిని. రాజులుపై తప్పుడు కేసులు బనాయించడం సరైన పద్ధతి కాదని తెలిపారు. రఘురామకృష్ణ రాజును వైయస్సార్ పార్టీ అనేక ఇబ్బందులకు గురిచేస్తూ థర్డ్ డిగ్రీ ప్రయోగించిందని. రాజులపై ఇది చట్ట వ్యతిరేకమైన కార్యక్రమని తెలిపారు. రఘురామ కృష్ణంరాజు కేసును ఎస్పీ దామోదర్ నాయుడుకు అప్పజెప్పడం శుభ పరిణామం అని ఒక ప్రకటనలో తెలిపారు.

## రెండు కార్లు డి నలుగురికి తీవ్ర గాయాలు



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** కుప్పం పలమనేరు జాతీయ రహదారి తుమిసి రోడ్డు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు స్థానికుల కథనం మేరకు అరగొండ కు చెందిన మురళి రాజేశ్వరి దంపతుల కుమారుడు భగవంత్ కు కుప్పం పిఎస్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలో చేరెందుకు కారులో వస్తుండగా కుప్పం కు చెందిన మరో వ్యక్తి కారులో వీ కోట వెళుతుండగా మార్గమధ్యం లోని తుమిసి రోడ్డు వద్ద రెండు కార్లు ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో భగవంత్ మురళి రాజేశ్వరి తో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు గాయపడిన వారిని స్థానికులు 108 వ అంబులెన్స్ లో కుప్పం పి ఈ ఎస్ ఆస్పత్రికి తరలించారు.రాళ్ళబూదుగూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ

**- ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని 30 సొన్నెగానిపల్లి, దండికుప్పం, కొలమడుగు, శివరామపురం మరియు అబకలదొడ్డి పంచాయతీలలో పల్లె పండుగ వారోత్సవాలను నిర్వహించారు. ఇందుకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని నియోజకవర్గంలో అభివృద్ధి కేటాయించిన నిధుల కంటే కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి మూడు రెట్లు నిధులు కేటాయించారాన్నారు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలను ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు ,మండల పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ్ , ప్రధాన కార్యదర్శి పి వి నాగరాజు, జనార్దన్ రెడ్డి, ఉయ్యాల జయరామ్ రెడ్డి,చలపతి,శివ, అనసూయ, జనసేన సమన్వయకర్త నరేష్ మరియు స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాత రేట్లు కే మద్యం విక్రయాలు... ఎగబడుతున్న మద్యం ప్రియులు

**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** కొత్తగా కొలువు తీరిన తెలుగు దేశం పార్టీ అధినేత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వంలో ఉన్న మద్యం పాలసీకి మంగళం పాడి కొత్త మద్యం పాలసీ విధానంలో మద్యం ప్రియులకు 99 రూ: నుండి ప్రారంభం అవుతుందని ఎన్నికల ప్రచారంలో తెలియచేశారు అయితే 2 రోజులకు ముందు లాటరీ ప్రక్రియ పూర్తి అయిన తరువాత బుదవారం సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో షార్ వై జంక్షన్ సమీపంలో ఉన్న వైన్ షాపులో మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన రేట్లుకే అమ్మకాలు నిర్వహించారు . దీంతో మద్యం ప్రియులు ఒక్కసారిగా వైన్ షాపు కి బారులు తీరారు తీర బాటిల్ కొనుగోలు చేసిన సమయంలో పాత రేట్లు కి అమ్ముతున్నారని చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మందు కోసం బారులు తీరిన మద్యం ప్రియులకు జగన్ రేట్లు షాక్ ఇవ్వడంతో గుస గుసలు వినిపిస్తున్నాయి దీంతో చేసేది ఏమి లేక పళ్ళు రాలేందుకు ఏ రాయి అయిన ఒక్కటే అన్న సందంగ తీసుకోక తప్పదు తాగక తప్పదు అన్న రీతిలో గంటలు కొద్ది క్యూలో నిలబడి తీసుకున్న జనం.






## అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దు : ఎస్సై కె. స్వప్న



**ఓజిలి, మేజర్‌న్యూస్:** భారీ వర్షాల దృష్ట్యా తీరం దాటుతున్న నేపథ్యంలో మండల ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని ఓజిలి ఎస్సై కె. స్వప్న సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత మూడు రోజులుగా ఓజిలి మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువులు ,వాగులు, వంకలు పొంగి పొర్లి ప్రవహించే అవకాసం ఉన్న నేపథ్యంలో ముందస్తూ ప్రణాళికలో బాగంగా ఓజిలి మండల లోని పున్నేపల్లి, గ్రద్ద గుంట, మండలంలోని పలు గ్రామాల్లో ఓజిలి ఎస్సై కె. స్వప్న వారి సిబ్బందితో కలిసి పర్యటించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. పున్నేపల్లి నుంచి సగుటూరు వైపు వెళ్లే రహదారిని రాకపోకలను నిలిపివేశారు. అక్కడ కంచె ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓజిలి ఎస్ఐ కె .స్వప్న మాట్లాడుతూ శాఖ సమాచారం మేరకు అల్పపీడన ప్రభావం వలన తీరం దాటుతున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ కోరారు.. ఎదైనా సమస్య వచ్చినప్పుడు పోలీసులకు, రెవెన్యూ సిబ్బందికి, సమాచారం అందజేయాలని తెలిపారు. అల్పపీడనం తీరం దాటుతున్న నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. పోలీసు యంత్రాంగం, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 112కి ఫోన్ చేసి సహాయం పొందాలని వెల్లడించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, చెరువుల వద్దకు మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లవద్దని ఆమె తెలిపారు. రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, విద్యుత్ స్తంభాలను, వైర్లను చేతులతో తాకవద్దని పేర్కొన్నారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద ఉండరాదని సూచించారుఏదైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తప్ప ప్రజలు దయచేసి తమ ఇళ్ల నుండి బయటకు రావద్దని ఆమె కోరారు. అదే సమయంలో నిస్సహాయులైన ప్రజలకు (వృద్ధులు, చిన్న పిల్లలు) స్థానిక యువకులు స్వయంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించి, తమ తోటి ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె విజ్ఞప్తి చేశారు.ఏదైనా ఆపత్కాలంలో ప్రజలు వెంటనే డయల్ 112, నెంబర్లను సంప్రదించి, పోలీసుల నుండి తక్షణ సహాయం పొందండి అని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎల్ఎటిఒ

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శాంతిపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం డిఎల్ఎటిఒ డాక్టర్ వెంకట ప్రసాద్ తనిఖీ చేశారు. అనంతరం ఆసుపత్రి లోని రికార్డులు పరిశీలించి, నెలవారీ రిపోర్ట్స్ అన్ని తప్పకుండా ఉండాలని ఆదేశించారు. బయో మెట్రిక్ అటెండెన్స్ కచ్చితంగా వేయాలన్నారు. ఆసుపత్రిలో డెలివరీలు ఎక్కువగా అయ్యేలా చూడాలన్నారు. రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉండాలని, అన్ని సౌకర్యాలు తప్పకుండా అందేలా చూడాలని సూచించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను వారికి అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

